# కార్మిక పక్షపాతి గడ్డం వెంకట స్వామి

- పేదల పక్షపాతి దళిత జన బాంధవుడు కాకా
- కార్మికులకు అందించిన సేవలు చిరస్మరణీయం
- భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్



**కొత్తగూడెం, డిసెంబర్26(కెరటం ప్రతినిధి)**

మాజీ శాసనసభ్యులు, కేంద్ర మాజీ మంత్రి, కార్మిక పక్షపాతి, పేదల పక్షపాతి, దళిత జన బాంధవుడు, ఇందిరమ్మ సోనియమ్మలకు అత్యంత విధేయుడుగా ఉండి కార్మిక రంగానికి ఉపయోగపడే చట్టాలను తేవడంలోనూ కార్మిక సంక్షేమ పథకాలు అందించడంలోనూ తొలి, మలి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర వహించి పోలీసులచే లాఠీ దెబ్బలు తిని ఆఖరికి బుల్లెట్ దెబ్బలు కూడా తిని ప్రాణాపాయస్థితిలో ఉండి జైల్లో కూడా వెళ్లి ప్రప్రథమంగా తన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను సోనియమ్మకి విన్నవించి సాధన కోసం ఎంతో కృషి చేసి బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఈ సమాజంలోకి పంచడానికి ఎంతో కృషిచేసిన నిరుపేదలందరికీ కనీసం గుడిసెలైనా ఉండాలని ప్రభుత్వంతో పోరాటం చేసి లక్షలాది మంది పేదలకు గుడిసెలను వేయించి వారితో ప్రేమపూర్వకంగా గుడిసెల వెంకటస్వామి అని, అందరిచే ఆప్యాయంగా గౌరవంగా కాకా అని పిలవబడే. స్వర్గీయ గడ్డం వెంకటస్వామి ఈ సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమైన వని తాను ఇంటర్మీడియట్ కోర్సును కాకా స్థాపించిన అంబేద్కర్ కాలేజీలో పూర్తి చేయడం తనకు అదృష్టమే కాక ఎంతో గర్వకారణమని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, కవి, సినీగీత రచయిత, గాయకులు, సమాజ సేవకులు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. స్వర్గీయ గడ్డం వెంకటస్వామి కుమారులైన ప్రస్తుత శాసనసభ్యులు గడ్డం వినోద్, గడ్డం వివేక్‌ల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్వర్గీయ గడ్డం వెంకటస్వామి వర్ధంతి వారోత్సవాల సందర్భం గా స్థానిక సంఘ కార్యాలయంలో ఘనంగా ఏర్పాటు చేసిన స్వర్గ గడ్డం వెంకటస్వామి కాకా వర్ధంతి వేడుకలలో పాల్గొని సభాధ్యక్షత వహించారు.గౌరవ అతిథిగా పాల్గొన్న మాజీ జడ్పిటిసి సభ్యులు, రాష్ట్ర మాల మహానాడు నాయకులు గిడ్ల పరంజ్యోతి రావు మాట్లాడుతూ సభ్యులుగా కేంద్ర మంత్రివర్యులుగా కార్మిక శాఖకు ప్రాతినిధ్యం వహించి కార్మికుల వేతనాలు పెంచడంలో గాని కార్మికులకు సహకార చట్టాలను అందించడంలో గాని స్వర్గీయ వెంకటస్వామి కాక ఎంతో శ్రమించినాడని ముఖ్యంగా సింగరేణి కార్మికులకు ఇండ్లను కట్టించడంలోనూ వారి వేతనాలను పెంచడంలోనూ వేజ్ బోర్డు అందించడంలోనూ ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత గడ్డం వెంకటస్వామి కాకాకి ఉన్నదని ఈ చరిత్రలో కార్మిక పక్షపాతిగా దళిత జన బాంధవుడిగా స్వర్గీయ గడ్డం వెంకటస్వామి కాకా స్థానం ఎంతో సుస్థిరమైనదని ప్రశంసించారు.

తొలుత నేతలందరూ స్వర్గీయ వెంకట స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వర్గీయ గడ్డం వెంకట స్వామి అమర్ రహే! కాకా ఆశయాలను సాధిద్దాం సాధిద్దాం అనే నినాదాలను అందించారు. అనంతరం వారి ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ ఆత్మీయ వర్ధంతి కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, గిడ్ల పరంజ్యోతి రావులతోపాటు జాతీయ సంగీత విద్వాన్ కలవల రాందాస్, చుంచుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంతోటి పాల్, ఏజెన్సీ హక్కుల సాధన కమిటీ అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్, ప్రముఖ గాయకులు సింగర్ ఆఫ్ సింగరేణి అల్లి శంకర్, సినీ నటులు చిత్రపురి సొసైటీ సభ్యులు తాండూర్ ధనరాజ్, సంఘ జిల్లా ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేయాలి

## బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ యెర్రా కామేష్




**కొత్తగూడెం, డిసెంబర్26(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గంలో ఆధార్ కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డులో కొత్త కొత్త సమస్యలు వస్తున్నాయని వాటిని పరిష్కరించుకోవాలంటే ఆధార్ సెంటర్లు తక్కువగా ఉన్నాయని అన్నారు ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ లింక్ చేయాలన్నా సరే ఆధార్ కార్డులో పుట్టిన తేదీ సంవత్సరం తదిత వివరాలు పొందుపరచాలన్న చాలా సమయం పడుతుందని మీ సేవ కేంద్రాలో రోజుకు నలభై మందికి,మిగత కేంద్రల్లో కేవలం ముప్పై మందికి మాత్రమే టోకెన్లు జారీ చేయడంతో జిల్లా కేంద్రంతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి ప్రజలు చలిలో వచ్చి ఆధార్ కేంద్రాల వద్ద అర్ధరాత్రి నుండే క్యూలైన్ లో పడిగాపులు పడాల్సి వస్తోందన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కావడంతో చాలా సమస్యలపై ప్రజలు ఇక్కడికి వస్తున్నారని తెలిపారు ఆధార్ సంబంధిత సమస్యలపై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రామవరం ,రుద్రంపుర్, సుజాతనగర్, చుంచూపల్లి, నవభారత్, పాల్వంచ, పెద్దమ్మతల్లి దేవాలయం తదితర ప్రాంతల్లో కొత్తగా ఆధార్ కేంద్రాలను మంజూరు చేయాలని, అదేవి ధంగా ఉన్న ఆధార్ కేంద్రాల్లో కౌంటర్లు పెంచి ఎక్కువ మందికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఆధార్ కార్డులో మార్పులు,చేర్పుల కొరకు ప్రజలు నానా ఇబ్బందులూ పడుతున్నా నియోజక వర్గంలో పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,చేనిగారాపు నిరంజన్ కుమార్,నాగుల రవికుమార్,అల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.



## నాగేష్ కుటుంబానికి అండగా ఉంటాం...

**సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ షాబీర్ భాష**

**కొత్తగూడెం, డిసెంబర్26(కెరటం ప్రతినిధి)**

సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు బాబు క్యాంప్ శాఖ సెక్రెటరీ లక్క నాగేష్( నల్ల నాగేష్ ) అనారోగ్య కారణాలతో మంగళవారం ఉదయం మృతి చెందారు విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా మృతదేహానికి సందర్శించి పార్టీ జెండా దరింప చేశారు. గత 40 సంవత్సరాలుగా పార్టీ లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలిపారు. నాగేష్ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ దుర్గ రాసి వెంకన్న చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, ఏఐటీయూసీ నాయకులు దుర్గరాశి శ్రీనివాస్, సిపిఐ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ ప్రసాద్, ఏటియుసి జిల్లా నాయకులు నాగేష్, బాబు క్యాంప్ ఉపసర్పంచ్ పొలమూరి శ్రీనివాస్, ఏఐవైఎఫ్ నాయకులు అమ్ములు, కోటి, బాబ్జి, పృధ్వి ఎండి ఫరీద్ ,కిట్టు, గోపి,జిశాన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఉద్యమాలే సీపీఐ ఆయుధం..

- త్యాగాలతోపునీతమైన చరిత్ర సిపిఐది.
- ప్రజాఉద్యమాలకు పార్టీ శ్రేణులు అనునిత్యం పునరంకితం కావాలి.
- అమరుల త్యాగాలు వృదాకానివ్వం సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.
- పాల్వంచలో లో ఘనంగా సీపిఐ 99వ వార్షికొత్సవాలు

**కొత్తగూడెం, డిసెంబర్26(కెరటం ప్రతినిధి)**

ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పునరుద్దాటించారు. సిపిఐ 99వ ఆవిర్భావ వార్షికోత్సవాలను పాల్వంచలోనీ చంద్ర రాజేశ్వరరావు భవన్ (సీపీఐ కార్యాలయం వద్ద) ఘనంగా నిర్వహించారు. కార్యలయం ఎదుట అరుణపతకని ఆవిష్కరించి, 99వసంతాల ప్రత్యేక కేకే ను కట్ చేశారు. అనంతరము వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అరుణ పతకాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో అయిన మాట్లడుతూ కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టలకే ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. 99ఏండ్ల సుధీర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మికవర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమలీ సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, గుండాల నాగరాజు, సుధాకర్, సీపీఐ, ప్రజాసంఘాలు నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శీను, నరహరి నాగేశ్వరరావు, ఉపేంద్ర చారి, రాకేష్, వైఎస్ గిరి, జ్యోతుల రమేష్, కోరే కృష్ణ, చేరాలు, బిక్కులాల్, సంఘమిత్ర, మన్నెం వెంకన్న, పున్నరావు, అశోక్, సురేష్, నల్లురి సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.